**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, GovernorPet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

# విలేఖర్ల సమావేశం - సెప్టెంబర్ 13, 2016 - సిపియం రాష్ట్ర ఆఫీసు - విజయవాడ

## భూములు లాక్కోవడం అన్యాయం అంటే...
## పరిశ్రమలకు వ్యతిరేకమనే దుష్ప్రచారం తగదు
## దివీస్, రొయ్యల పరిశ్రమల కాలుష్యంతో ప్రజలకు నష్టం

నష్టపరిహారం చెల్లించకుండా భూములు స్వాధీనం చేసుకోవడం అన్యాయమంటే కమ్యూనిస్టులు పరిశ్రమలను అడ్డుకుంటున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కౌన్సిల్ సమావేశంలో దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు పేర్కొన్నారు. విజయవాడ సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా తొండంగి మండలంలో దివీస్ మందుల కంపెనీకి కేటాయించిన భూముల్లోకు సంబంధించి 220 మంది రైతులకు నష్టపరిహారం అందలేదని తెలిపారు. ఎపిఐఐసి ద్వారా ప్రభుత్వం 600 మంది రైతుల నుంచి 550 ఎకరాల భూమిని సేకరించి దివీస్‌కు కేటాయించిందన్నారు. కొందరి రైతులవద్ద దౌర్జన్యంగా బంజరు భూములు పేరుతో లాక్కున్నారన్నారు. జీడిమామిడి, వేరుశనగ పంటలు సాగయ్యే ఈ భూముల ద్వారా ప్రతి ఏడాది ఎకరాకు రూ. 1.20 లక్షలు రైతులకు ఆదాయం వస్తుందన్నారు. ఈ భూమలుకు ఎకరాకు రూ. 1.80 లక్షల నుంచి రూ. 3 లక్షల నామమాత్రపు నష్ట పరిహారం మాత్రమే ఎపిఐఐసి ప్రకటించడం పట్ల పంపాదిపేట, తాటియాకులపాలెం, కొత్తపాకల గ్రామాల రైతులు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ గ్రామాల భూములు పక్కనున్న జిఎంఆర్‌కు చెందిన ఎస్ఇజడ్‌లో ఎకరం 50 లక్షలకు కంపెనీకి లీజుకు ఇచ్చిన విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ మందుల కంపెనీ ఏర్పాటుతో సముద్ర తీర ప్రాంతంలో నీరు కాలుషితమైనా ఆ మూడు గ్రామాల్లో గ్రామాల్లో 250 రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాలు(హేచరీలు) నాశనమవుతాయని, వాటిలో పనిచేసే 10 వేల మందికి ఉపాది పోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబుకు హేచరీల యజమానులు లేక ద్వారా తెలియజేశారన్నారు. హేచరీల్లో పనిచేసే కూలీలు, ఉద్యోగులు నెలకు రూ. 8 వేల నుంచి రూ.10 వేల ఆదాయం కోల్పోతారన్నారు. కంపెనీ ఏర్పాటుకు జరిగిన పబ్లిక్ హియరింగ్, భూ సేకరణలపై అభ్యంతరాలు వ్యక్తం చేసిన రైతులపై పోలీసులు తీవ్రమైన దౌర్జన్యం, లాఠీచార్జికి పాల్పడ్డారన్నారు. రైతులు వద్ద పరిశ్రమలకు బలవంతంగా భూ సేకరణకు పూనుకునేకంటే రాష్ట్రంలో 47 ఎస్ఇజడ్‌లకు సేకరించిన 32,761,44 ఎకరాల భూమిలో నామమాత్రంగానే వినియోగంలో ఉందని, దివీస్‌ను పరిశ్రమను కాళీగా ఉన్న కాకినాడ ఎస్ఇజడ్ భూముల్లో ఏర్పాటు చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. తుందుర్రు, బేతపూడి, జొన్నలగరువు గ్రామాల మధ్యలో మెగా ఆక్వాఫుడ్ పార్కు నిర్మాణంలో భాగంగా 100 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న రోజుకు 150 టన్నుల సామర్థ్యంతో పనిచేసే రొయ్యల ప్రాససింగ్ యూనిట్ కలుషిత నీటిని విశాలమైన గొంతేరు డ్రైయిన్‌లోకి వదులుతారని, నాలుగు మండలాలు, 40 గ్రామాల నుంచి ప్రవహిస్తున్న ఈ డ్రైన్ కలుషితమయితే వేలాది మత్స్యకార కుటుంబాలు జీవనాధారం, డ్రైన్ నీటిపై ఆదారపడి వ్యవసాయం చేస్తున్న రైతాంగం ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారన్నారు. తణుకు పేపర్ మిల్లు ఇతర పరిశ్రమల కాలుష్యంతో ఎనమదుర్రు డ్రైయిన్ (భీమవరం) నీరు పనికిరాకుండా పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకుని తుందుర్రు, బేతపూడి, జొన్నలగరువు గ్రామాల మధ్య ప్రాసిసెంగ్ యూనిట్ నిర్మించరాదని రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రైతులు, మత్స్యకారుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా తీవ్ర నిర్బందానికి పూనుకుంటోందన్నారు. అభివృద్ధి పేరుతో ఉపాదిని దెబ్బతీయకూడదని కోరుతున్న ప్రజలకు సిపిఎం అండగా నిలుస్తోందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జె.ప్రభాకర్
ఆఫీసు కార్యదర్శి